

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 29 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 19


**యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయి మంత్రి ధనసరి సీతక్క**



8లో..

**భవానీ మాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు**



2లో..



















# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



హనుమకొండ, సెప్టెంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజు భవాని మాతగా అలంకరించిన భద్రకాళి అమ్మవారిని ఆదివారం సాయంకాలం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కి దేవాలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, శ్రీమతి మోత్కూరు మయూరి,





గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు ఈవో రామల సునీత అర్చకులు శ్రీ భద్రకాళి శేషు పూర్ణకుంభం మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో మంత్రి కొండా సురేఖ కు అర్చకులు వేద పండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాలయంలో నిర్వహింపబడుతున్న సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారులను అభినందించారు.



## భవానీ మాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు

హనుమకొండ, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్, భవానీ మాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు ఆదివారం భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు ఆదివారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. అమ్మ వారికి ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించి పిమ్మట అర్చకులు అమ్మవారిని భవానీమాతగా అలంకరించడానికి అంగీకార ప్రార్థన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మ వారిని భవానీ మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నేటి ప్రజావాణి రద్దు

### జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి



వరంగల్, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (నేడు), నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టరేట్ కు రావద్దని కోరారు.

# టెండర్ల అవినీతి పై విచారణ జరిపించాలి

### నామ మాత్రంగా సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు

### బతుకమ్మ ఏర్పాట్ల ను పరిశీలించిన బిజేపి నాయకులు

పరకాల, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్: 25 లక్షల రూపాయల టెండర్ల లో అవినీతి పై అధికారులు విచారణ నిర్వహించాలని పరకాల బిజేపి పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, నాయకులు దగ్గు విజేందర్ రావు, సంఘ పురుషోత్తం , మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం బిజేపి నేతలు సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాది కాలం నుండి మన హిందూ సంస్కృతిని, సనాతన సంప్రదాయాలను ప్రతిబింబించేలా సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నామని తెలిపారు.సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పశువల సంత, దామెర చెరువు వద్ద 25 లక్షల





రూపాయల నిధులకు టెండర్ వేయగా ఇటి పనులు మున్సిపాలిటి సిబ్బంది, ట్రాక్టర్లు, డోజర్ తో పనులు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దామెర చెరువులో గత రెండు నెలల క్రితం వందలాది ట్రాక్టర్ల మొరము అమ్ముకున్నట్లు దాఖలాలు ఉన్నాయని తెలిపారు. దామెర చెరువులో తీసిన మొరం నేడు గుంతలు, ఎత్తు పంపులలో పోసినట్లయితే మున్సిపల్ ఆదాయం ఖర్చుకాకుండ ఉండేదని బయట నుండి మళ్లీ మొరం తీసుకొచ్చి పోయడం వల్ల అవినీతి జరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు నామ మాత్రంగా ఏర్పాట్లు చే స్తున్నారని , ఏర్పాట్లు చేయడం లో విఫలమైందని వారు తెలిపారు. టెండర్ల అవినీతి పై అధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేశారు.



## నేటి సమాజంలో ఆర్ఎస్ఎస్ పాత్ర చాలా ఉంది



స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య) :రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి సందర్భంగా ఆదివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో విజయ దశమి ఉత్సవం ఘనంగా నిర్యహించారు.ఈ కార్యక్రమానికి కె. దుర్గారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆర్ ఎస్ఎస్ పాత్ర చాలా ఉందని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు సంఘటీతం గా ఉండాలని వారు అన్నారు. పంచ పరివర్తనం గురించి వివరించి చెప్పారు.

# ఘనంగా మహా సిండి దేవి అవతారం



వెంకటాపురం నూగూరు సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రజక బజారులో వేంచేసి ఉన్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలలో దుర్గ మాత కి శ్రీరాముల సదాశివ ప్రసాద్ (చంద్రకళ) పావని దంపతుల చేతుల మీదుగా వారి పిల్లలు హరని చందు వేదపండితులు సుబ్బయ్య అర్చకులు వేదమంత్రోచరణలతో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఏడవ రోజు అమ్మవారు మహా చండి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు ఆ దుర్గామాత ఆశీస్సులతో గ్రామాలన్నీ పాడి పంటలతో పచ్చని పంట పొలాలతో వారి వ్యాపారాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దుర్గాదేవిని వేడుకున్నట్లు భక్తులు తెలిపారు ఈ కార్యక్రమానికి ఎటువంటి ఆటంకములు కలగకుండా భవాని కమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులుకూసం సాంబశివరావు సోమయ్య సద్ద నపు నరసింహా చారి కల్లూరు సురేష్ కూసం మహేష్ నాగరాజు మహేష్ కొండపర్తి గణేష్ పోలోజు రాజేంద్రప్రసాద్ చంద్రకళ పోలిన శివ రాచకొండ రాము నెహ్రూ బెజ్జని సత్తిబాబు గండేపల్లి సతీష్ గుర్రం పుల్లారావు కొండపర్తి సాయి కల్లూరి జాను కొండపర్తి శివకృష్ణ కల్లూరి భాను రాముల రాంబాబు కంటేం ముత్తయ్య సర్వీస్ రాజేష్ కొండపర్తి లక్ష్మణ్ సాయి కల్లూరి శ్యాము కొండపర్తి సాయి కల్లూరు గణేష్ కొండపర్తి వెంకటేష్ కల్లూరు సర్వీస్ కంటెం రాజశేఖర్ కంటేం అశోక్ కొండపర్తి రామ సాయి తుమ్మ సుశాంత్ కూసం యశ్వంత్ లక్ష్మీ సాయి తేజతదితరులు పాల్గొన్నారు.







# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య):నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ సొసైటీ డైరెక్టర్ కనపర్తి రమేష్ ఇటీవల మరణించగా ఆదివారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కాంగ్రెసులో రమేష్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమం లో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్ ,లావుడ్యా తిరుమల్ ,ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు ,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి వజ్రాల శేఖర్ రెడ్డిఇదునూరి ప్రభాకర్ గుండ్రపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.





## కోటగుళ్లలో వైద్య కళాశాలల

# ప్రొఫెసర్ల బృందం పూజలు

గణపురం, రూరల్ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం గాంధీ, కాకతీయ మెడికల్ కళాశాలలకు చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ అనిత, డాక్టర్ మాలతి, డాక్టర్ అనురాధలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సద్దుల బతుకమ్మ ఆట స్థలాన్ని పరిశీలించిన కార్పొరేటర్



గీసుగొండ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ లోని ధర్మారం,కట్టమల్లన్న చెరువు వద్ద సద్దుల బతుకమ్మ సందర్భంగా చేపట్టుతున్న ఏర్పాట్లను16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా బతుకమ్మ ఆట స్థలంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని,మహిళలందరూ సంతోషంగా బతుకమ్మ ఆడుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆర్ అండ్ బి శాఖ,ఇరిగేషన్ శాఖ,ఆరోగ్యశాఖ,మున్సిపల్ శానిటేషన్,ఎలక్ట్రికల్,ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని అన్నారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి



కాటారం, సెప్టెంబర్ 28, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ ఆడబిడ్డలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం అయినా మాట్లాడుతూ ... ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై.. సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగిస్తాయని, అలిగిన బతుకమ్మ ఒక్క రోజు మినహా మిగతా ఎనిమిది రోజులు వైవిద్యమైన నైవేద్యాలు అమ్మవారికి మహిళలు సమర్పిస్తారని అన్నారు. పల్లె పల్లెల్లో ఆటపాటలతో, సాంస్కృతి సంప్రదాయాలతో బతుకమ్మ పండుగ సంతోషంగా చేసుకోవాలని అన్నారు.

# అందరం కలిసి ఉంటేనే రిజర్వేషన్

### మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

### పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలి

### మాజీ ఎంపీ మాలోత్ కవిత

మహబూబాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య):అందరం కలిసి ఉంటేనే రిజర్వేషన్ ఉంటుందని మూడు శాతం ఆదివాసీలున్నారని ఏడు శాతం లంబాడాలున్నారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో జరిగిన లంబాడీల ఆత్మగౌరవ సభ లో సత్యవతి రాథోడ్ పాల్గొని ప్రసంగించారు.లంబాడీలు ఎదుగుతున్నారు అని నిప్పులు పోసుకుంటున్నారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.తండాలు గ్రామపంచాయతీలకై 10శాతం రిజర్వేషన్లకై పోరాడినమంటూ నాలుగు లక్షల పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లో ముందుండి పోరాడామని అన్నారు.లండాలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే కాల గర్భం లో కలిసి పోతారు.రాజకీయాలు చేసే పరిస్థితి వుండదు అని హెచ్చరించారు.అందరూ ఆశీర్వదిస్తే తాను ఈ స్థాయిలో ఉన్నానని,అందరం కలసి వుంటేనే ఎదురుండదని అన్నారు.అనంతరం మాజీ ఏం పి మాలోత్ మాట్లాడుతూ ఆదివాసీలు తమకు కావాల్సింది కొట్లాది తీసుకోవాలి కానీ ఇతరుల నోటి కాదిది లాక్కోవద్దని మాజీ ఏం పి మాలోత్ కవిత అన్నారు. సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఆదివాసీలపై చిత్తశుద్ధి ఉంటే వారి అభివృద్ధి కోసం కృషి చేయాలి కానీ బంజారా ఆదివాసీల మధ్య సిచ్చులు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవద్దని సూచించారు.పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలని లంబాడ జాతి కై గల్లీ నుంచి డిల్లీ దాకా పోరాటం చేయడం లో తాను ముందుంటానని అందులో ఎటువంటి శశభిషలు లేవని అన్నారు.కార్యక్రమం లో మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు శంకర్ నాయక్,మాజీ ఎంపీ సీతారాం నాయక్ లంబాడ ఆత్మగౌరవ సభ జాక్ నాయకులు, గుగులోత్ రవి నాయక్ జగదీశ్వర్,సంజీవనాయక్ ,డాక్టర్ నెహ్రూ నాయక్ భీమనాయక్ ,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.









## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ కేంద్రంలోని దామెర చెరువు, పశువుల సంత వద్ద జరుగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టణానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున వేడుకలో పాలుపంచుకోవాలని కోరారు.



## బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేత



చిట్యాల, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్: పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను ఆదివారం బాధితుడికి స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ అందజేశారు. మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మోటం రాజు తన మొబైల్ ఫోన్ ని గత రెండు నెలల క్రితం పరకాల కు వెళుతున్న క్రమంలో పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో కానిస్టేబుల్ లాల్ సింగ్ మొబైల్ ఫోన్ లోకేషన్ కోసం ఆరా తీయగా హైదరాబాదులో ఉన్నట్లు గుర్తించారు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ హైదరాబాదు నుంచి మొబైల్ ని తెప్పించి బాధితుడు మోటం రాజుకి అందజేశారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి




### కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

### సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిది

### రూ.81.62 లక్షల చెక్కుల అందజేత

### ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.81.62 లక్షల విలువలగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూరాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఆరోగ్యపరంగా సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతోనే రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధి పథకానికి పెద్దపీట వేశారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ మండలాల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ : పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన యం. సాంబరెడ్డి, పి. జైపాల్, పి. లక్ష్మారెడ్డి, డి. వెంకటేశ్వర్లు, యం. సాంబయ్య, కె. వెంకన్న, డి. సమ్మిరెడ్డి, యం. లక్ష్మీ నారాయణ, పి. శ్రీనివాస్ రాజు, ఎస్. సదయ్య లు అదివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలిపారు .అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి పరామర్శ



చెన్నారావుపేట, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం లింగపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కామగోని సూరయ్య ఇటీవల మరణించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కామగోని సూరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,పీసీసీ సభ్యులు పెండెం రామనంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్,మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ నర్సంపేట మండల అధ్యక్షుడు కత్తి కిరణ్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ చింతల సాంబరెడ్డి బైరీ మురళి మాధవరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు,సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,ఏస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,మాజీ ఉప సర్పంచ్ తప్పేట స్వామి,ముత్యాల శ్రీనివాస్,వెనకతల ఇంద్రయ్య,గొట్టే ఐలయ్య,గొట్టే శివకుమార్,నరిగే శ్రీనివాస్,ముత్యాల సాంబయ్య,మైదం సతీష్,తప్పేట అఖిల్,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు



తరిగొప్పుల, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఖిఖి) శతజయంతి ఉత్సవాలలో భాగంగా తరిగొప్పుల మండల కేంద్రంలో ముందస్తుగా విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన శ్రీ బత్తుల నరేందర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ గడచిన 100 సంవత్సరాలుగా దేశానికి అనేక రంగాలలో సేవలు అందిస్తూ జాతీయ భావన, దేశభక్తిని పెంపొందించిందని పేర్కొన్నారు. పరమ పూజనీయుల డాక్టర్ హెడ్గేవార్ ప్రారంభించిన ఈ సంఘ శాఖలు నేటి వరకు దేశమంతటా వ్యాపించాయని, ప్రతి గ్రామంలో స్వయంసేవకులు జాతీయ భావనతో సేవ చేస్తున్నారని చెప్పారు. ఆర్ఎస్ఎస్ శతాబ్దిలో సమాజ పరివర్తన లక్ష్యంగా పంచ పరివర్తన (స్వదేశీ జాగరణ, సామాజిక సమరసత, పౌర 6:55 ఇఝు, 28/9/2025 గ్చిట్చిఃబ్చిజూ కఆటఃజ్టొబ్చిరుఝ ఖిఆడ్తి: విధులు, భారతీయ కుటుంబ విలువలు, పర్యావరణ పరిరక్షణ) దిశగా ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తి పరివర్తన ద్వారానే సమాజ పరివర్తన సాధ్యమని, ప్రతి భారతీయుడు ఈ ఐదు విషయాలను తన విధిగా స్వీకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కార్యనిర్వాహకులు బత్తుల నరేందర్ నర్మెట్ట ఖండ సహ కార్యవాహ గోలి సతీష్ , జిల్లా గోసేవ ప్రముఖ్ ధమ్మన్న గారి మాధవ రెడ్డి ఆబ్కా మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రాంబ్రహ్మాచారి బాపిరాజు బోగం శ్రీనివాస్ మరియు స్వయం సేవకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో 1999-2000 టెన్త్ బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదివి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా పాఠశాల ప్రాంగణంలోకి రాగానే ఒక్కసారిగా తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు 25 సంవత్సరాల వెనక్కి వెళ్ళిపోయారు. పాత స్నేహితులు అందరూ ఒక్క సారిగా కలవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఆత్మీయ సత్కారం చేసారు. అందరూ భోజనాలు ముగించుకుని . ఉదయం నుండి సాయంకాలం వరకు ఉల్లాసంగా గడిపిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బరువెక్కిన హృదయాలతో తమ గమ్యస్థానాలకు బయలుదేరారు.

# దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని కోరుకున్నా

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి,సెప్టెంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య):దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆ దుర్గామాతను కోరుకున్నట్లు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మరియు కొండూరు గ్రామంలోని దుర్గా మాత భక్తులు ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆమె భర్త రాజా రామ్మోహన్ రెడ్డి తో కలిసి దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులకు భక్తులు పూజారులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీర్వచనాలు పొందారు ఈ సందర్భంగా





ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో పాటు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.దేవి శరనవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు మండల ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ పండుగలను ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మునావత్ హమ్యా నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వద్దన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్,పాల్వంచ కోటేశ్వర్,కుంట రమేష్, కాంచనపల్లి వనజారాణి మాచర్ల ప్రభాకర్ గారే బిక్షపతి,మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ప్రత్యేక సాంస్కృతిక పండుగ



### తెలంగాణ మహిళల గౌరవం, ఆత్మస్థైర్యం, ఆరాధన అంతా బతుకమ్మలో ప్రతిబింబిస్తాయి

### బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని బట్టుపల్లి గ్రామ చెరువు దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహన్నీ ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించి మహిళా మణులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ప్రత్యేక సాంస్కృతిక పండుగ అని అన్నారు. మహిళలు అతి భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంతో బతుకమ్మను ఆడుతూ పాటించడం మన సంప్రదాయానికి, సంస్కృతికి గుర్తింపు అని పేర్కొన్నారు. తెలంగాణ మహిళల గౌరవం, ఆత్మస్థైర్యం, ఆరాధన అంతా బతుకమ్మలో ప్రతిబింబిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. పండుగల ద్వారా గ్రామీణ, పట్టణ సమాజంలో ఐక్యత, ఆనందం, ఆధ్యాత్మికత పెంపొందుతుందని తెలిపారు. మన భవిష్యత్ తరాలకు సాంప్రదాయాల విలువను తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బట్టుపల్లి



గ్రామంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహం ఈ ప్రాంతానికి ఒక సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుందని, ప్రతి ఏడాది ఇక్కడ భక్తి, ఆనందాల నడుమ బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరగాలని అన్నారు.కార్యక్రమంలో బతుకమ్మ విగ్రహ దాత మహబూబ్ రెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గుర్రపు జ్యోతి, మండల మహిళ అధ్యక్షురాలు నీలం రజిని, మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి, జక్కుల సదానందం, శ్రీనివాస్ రెడ్డి, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## భవాని దేవి అవతారంలో అమ్మవారు

### ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



పరకాల, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7 వ రోజు శ్రీ భవాని దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమం చేయడం జరిగింది. అన్న ప్రసాద వితరణ దాత బండి సౌజన్య - రాజు(శివ వైన్స్) సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

## నేడు సద్దుల బతుకమ్మ ను జరుపుకోవాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య, పేద పండితులు చెప్పిన ప్రకారం పరకాలలో నేడు (సోమవారం ) సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ఆదివారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేద పండితులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ, గురువారం దసరా(విజయదశమి) పండుగ అనందోత్సవాలతో కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలన్నారు. సమావేశంలో వేద పండితులు , వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బయో పేరుతో భారీ దోపిడీ



**అనుమతి లేని, 'బయో' మందులు అడ్డగోలుగా విక్రయం**

**డీలర్లకు కు అక్షయ పాత్ర బయో మందుల విక్రయం**

**డీలర్లు మాయ మచ్చింద్రులు**


**అక్షరం తేడాలేని హోలోగ్రామ్**



కురవి సెప్టెంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య): ఎరువులు పురుగు మందుల దుఖానాల యాజమాన్యం నకిలీ బయో మందులపేరుతో రైతులను దగా చేస్తున్నారు. విత్తనాల నుండి మొదలుకుని ఎరువులు పురుగు మందులు ఇలా రైతు ప్రతి అవసరాన్ని ఆసరాగా చేసుకొని అవకాశం గా మలుచుకుని ప్రతి దాంట్లో నకిలీలను సృష్టించి అక్రమార్జన చేస్తున్నారు.

### బయోతో భారీ దోపిడీ

కురవి మండలంలోని ఎరువులు పురుగు మందుల దుకాణదారులు ఇష్టారా జ్యం గా పురుగు మందులను రైతులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. యూరియా సకాలంలో అందక పోవడంతో బయో' పేరుతో అనుమతి లేని మందులను కూడా రైతులకు అంటగడుతు భారీ దోపిడీ చేస్తున్నారు.ఉమ్మడి కురవి మండలంలో అన్ని గ్రామాల్లో ఎరువులు పురుగు మందుల దుకాణాలు ఉన్నాయి. కనీస అవగాహన లేని వారు సైతం దుకాణాలు నడుపుతూ స్వల్ప కాలంలోనే రూ. లక్షల ఆదాయం దండుకుంటున్నారు. మండలంలో పత్తి, వరి మిరప సాగు అధికంగా ఉంది. పంట సాగు ప్రారంభం నుంచి ఎదుగుదల కోసం, పూత, కాయ, అంటూ దాదాపు ఆరు నుంచి పదిసార్లకు పైగా రసాయానిక పురుగుల మందు పిచికారీ చేయాల్సి వస్తుంది. రైతులకు బయో మందులు వాడితే అధిక దిగుబడులు వస్తాయని ప్రలోభపెడుతూ విష ప్రభావం అధికంగా ఉన్న పురుగుల మందులను అమ్ముతున్నారు. మండలంలో మారుముల గ్రామాల్లో సైతం వీటిని విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సారి వరుస తుఫాన్లతో పత్తిలో పూత కాత,మిరపలో కాండం కుళ్లుడు,పురుగు అధికంగా ఉండడంతో ఇదే అదునుగా భావించి బయో మందులను రైతులకు విక్రయిస్తున్నారు.




### అనుమతి లేని, 'బయో' మందులు అడ్డగోలుగా విక్రయం.

అనుమతి లేని, 'బయో' పురుగు మందులను అడ్డగోలుగా విక్రయించడం తో రైతులు వాటినే పంటలకు పిచికారీ చేస్తూ భారీగా ప్రతి నష్టాన్ని చవిచూస్తున్నారు.

### డీలర్లకు అక్షయ పాత్ర బయో మందుల విక్రయం

డీలర్లకు కు అక్షయ పాత్ర గా బయో మందులు మారాయి .సాధారణ పురుగు మందులతో వచ్చే ఆదాయం కంటే 'బయో' మందులతో అధిక ఆదాయం వస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో డీలర్లు గుట్టుచప్పుడు కాకుండా వీటిని విక్రయిస్తున్నారు. డీలర్లు మాయ మచ్చింద్రులు. అక్షరం తేడాలేని హోలోగ్రామ్.

### గుంటూరు మందులు గుట్టు గా విక్రయం

డీలర్లు మాయ మచీంద్రులుగా మారి బయో మందులను వాడితే అధిక దిగుబడులు వస్తాయని ఆశచూపి రైతులకు అంటగడుతున్నారు. అనుమతులు పొందిన కంపెనీల మాదిరిగానే అక్షరం తేడాతో హోలోగ్రామ్ను ముద్రించి రైతులను మోసం చేస్తున్నారు. పొరుగు రాష్ట్రం గుంటూరు నుండి పురుగు మందులు దిగుమతి చేసుకుని ఇక్కడి రైతులకు అడ్డగోలుగా విక్రయిస్తున్నారు.

### డీలర్లు ఆడిందే ఆట పాడిందే పాట

విచ్చలవిడిగా బయో మందులు పిచికారీ చేస్తే మనుషుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిక చేస్తున్నారు. అధికారుల తనిఖీలు అంతంతమాత్రంగానే ఉండటంతో దుప్రభవాలెన్నున్నా వారు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉంది.

### ఆరంభ శూరత్వం అధికారుల తీరు

### తూతూ మంత్రంగా అధికారుల తనిఖీలు

### కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

పంట సాగు మొదలవగానే ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా తూతూ మంత్రంగానే అధికారుల తనిఖీలు నిర్వహించారు .ఉన్నతాధికారులు పర్యవేక్షణ కొరవడడం తో ఎరువులు పురుగు మందుల దుకాణదారులు యథేచ్ఛగా దండుకుంటున్నారు.

### అడ్డగోలుగా అనుమతులు

### మామూళ్ల మత్తులో అధికారులు

వ్యవసాయ శాఖ అడ్డగోలు అనుమతులతో మండలం లో ఎరువులు పురుగు మందుల దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.యూనియన్ల మాయాజాలం లో అధికారులు మామూళ్ల మత్తులో తూగుతున్నారు.

బయో మందులతో రైతులకు ఉపయోగం లేదు

అనుమతులు లేకుండా అమ్మితే కఠిన చర్యలు

### మరిపెడ ఏడిఏ విజయ్ చంద్ర



బయో మందులతో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మరిపెడ ఏ డి ఏ విజయ్ చంద్ర అన్నారు.ఆదివారం రైతులు బయో మందుల వాడకం పై వివరణ కోరగా ఆయన స్పందించారు. అనుమతులు లేకుండా బయో పురుగుమందులను విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని దంపతులు

హనుమకొండ, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వేయి స్తంభాల దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, కుమార్తె అల్లుడు డాక్టర్ నాయిని గోదా విష్ణు రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి సన్నిధిలో చండీ హోమం నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతక ముందు కుటుంబ సమేతంగా రుద్రేశ్వర స్వామిని దర్శించుకున్నారు.









## బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని దంపతులు

హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి సతీమణి నాయిని నీలిమా రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మొదటగా హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో నాయిని నీలిమ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు 61వ డివిజన్లో వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. 57వ డివిజన్ గాంధీనగర్లో స్థానిక కాలనీవాసులు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో నీలిమా రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన దుర్గ మాత అమ్మవారిని దర్శించుకున్నారు.వేడుకల్లో ఆయా డివిజన్ల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువతులు, అభిమానులు పాల్గొన్నారు.



# యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయి



**విద్యా రంగంలో కొత్త అధ్యాయం**

**సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ**

**సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వవిద్యాలయం గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క**






ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 28 (మేజర్ న్యూస్): యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతా యని, విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న సాయిబాబా టెంపుల్ రోడ్ వద్ద సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ విశ్వవిద్యాలయం కోసం 24 కోట్ల నిధులతో 8.4 కిలోమీటర్ల సమ్మేళనం గోడ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, మహబూబాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జి నాగేష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ములుగు జిల్లాకు ప్రత్యేక గౌరవం లభిస్తుందని, గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఇది బలమైన వేదిక అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ గిరిజన సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక వసతులను సమకూర్చుతామని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉన్నత విద్యా అవకాశాలు అందుతాయని, విద్యా రంగంలో కొత్త అధ్యాయం సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ సృష్టిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు, హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు వల్ల విద్యా రంగం, జిల్లా అభివృద్ధికి సహకారం ఏర్పడుతుందని విద్యార్థులు, యువత, స్థానికులు అందరూ ఈ యూనివర్సిటీ ద్వారా అద్భుత ఫలితాలను రాణిస్తారన్నారు. ప్రజా ప్రభుత్వం గిరిజన సంక్షేమం, విద్యా అవకాశాలను ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, యూనివర్సిటీ ఏర్పాటు ములుగు జిల్లాకు గౌరవాన్ని కలిగించడమే కాక, విద్యా రంగంలో కొత్త మైలురాయిని సృష్టిస్తుందన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు కాబోతున్న సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీలో 80 శాతం స్థానిక విద్యార్థులకు ప్రవేశ అవకాశాలు కల్పించడం జరుగుతుందని యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ప్రాంతీయ ప్రతిభను వెలికి తీయడానికి ముఖ్యమైన వేదికగా మారుతుందని తెలిపారు.స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని గిరిజన యూనివర్సిటీ అన్ని అవకాశాలు అందుబాటులో వస్తాయని అన్నారు. అన్ని హంగులతో ఆధునిక లైబ్రరీలు, ల్యాబరేటరీలు, హాస్టల్స్, తరగతి గదులు ఏర్పాటుచేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ ద్వారా, యువత సుస్థిరమైన భవిష్యత్తుకు పునాది వేసినట్లు అవుతుందని సమాజానికి, జిల్లా అభివృద్ధికి, మరియు గిరిజన సంక్షేమానికి అభివృద్ధిలో మార్గదర్శిగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి నాగేష్ మాట్లాడుతూ 24 కోట్ల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలోని గిరిజనుల విద్యాభివృద్ధి కోసం వారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసేలా, ఆర్థిక అభివృద్ధిలో కూడా యూనివర్సిటీ ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. త్వరలోనే క్యాంపస్ నిర్మాణం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో యూనివర్సిటీ నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి సెంట్రల్ గిరిజన యూనివర్సిటీని మంజూరు చేసినందుకు దేశ ప్రధాని, స్థానిక కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. యూనివర్సిటీ వేగవంతంగా ఏర్పాటు చేసే విషయంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్ తో కలిసి ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ లో రాబోయే ఐదు సంవత్సరాలలో 3000 నుంచి 5000 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించనున్నారని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా కూడా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పెంచే విధంగా చూస్తున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ గిరిజన యూనివర్సిటీలో ప్రస్తుతానికి 42 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, కేంద్ర ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుం దని ఇతర రాష్ట్రాల గిరిజన విద్యార్థులు కూడా ఇక్కడ యూనివర్సిటీలో ప్రవేశాలు పొందడం జరిగిందని తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీ కి కేర్ టేకర్ గా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కు అదనపు బాధ్యతలు అందించడం జరిగిందని తద్వారా యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో పనులు త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారామ్ నాయక్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఖిలా వరంగల్ లో అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు

**పాల్గొన్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ ,గుండు సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు**

వరంగల్, సెప్టెంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా యంత్రాం గం, మహా నగర పాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ లో ఆదివారం నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. వేడుకల్లో ముఖ్య అతిధిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరు కాగా, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తంగేడు పూలు, గునుగు పూలు, బంతిపూలు, చామంతులతో అందంగా పేర్చి మహిళలందరితో ఒక చోట కూడి చప్పట్లతో నృత్యాలు చేస్తూ సందడి బతుకమ్మ వేడుక లను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మహిళలతో కలసి స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక విశిష్టతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 10 జిల్లాల్లో అత్యంత ఘనంగా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలు మన వరంగల్ పట్టణంలో - చారిత్రక వేయ్యి స్తంభాల గుడి నుండి ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదని-ఇది ఆడబిడ్డల ఆశయాల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ, భూదేవికి సమర్పించే నైవేద్యమని,ఇది తల్లి, చెల్లి, అమ్మాయిల ప్రతి మడిలో మెదలే గౌరవానికి నిలువెత్తు గుర్తని మంత్రి తెలిపారు. సంప్రదాయం ఆధునికతల మేళవింపుగా, సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా, సకల జనుల సమ్మేళనంతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలి పారు. మన ఘనత ప్రపంచం మొత్తం తెలిసేలా, గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్లో నమోదు అయ్యేలా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించబోయే బతు కమ్మ పండుగను ప్రభుత్వం తరపున నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో మహిళలు, రైతులు బాగుండాలని కోరుకుంటున్నారని, వారికి మనమందరం కృతజ్ఞతలు తెలిపాలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ముఖ్యమంత్రి కి ఉండాలని, బతుకమ్మ పండుగ సందర్భంగా మంత్రి ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా వరంగల్ మహా నగర ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బైరబోయిన ఉమా, భోగి సువర్ణ, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, పోశాల పద్మ, డిఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా అధికారులు, తహశీల్దార్, మెప్మా సిబ్బంది, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# మేడారం జాతర అభివృద్ధికి
# కేంద్రం నిధులు కేటాయించాలి



### ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు మేడారాన్ని సందర్శించాలి

### అదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్ కు వినతి పత్రం

### సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన సురేందర్

తాడ్వాయి సెప్టెంబర్ 28మేజర్ న్యూస్ సూర్య: మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన సురేందర్, ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అదిలాబాద్ ఎంపీ గెడెం నాగేష్ కు ములుగు జిల్లా కేంద్రంలో వినతిపత్రం అందించారు. మేడారం జాతర అబివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి మేడారం పరిసర ప్రాంత గ్రామాల్లో కూడా అభివృధి చేయాలి జాతర సమయంలో రెండవ పంట నష్టం జరుగుతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించాలి అన్నారు.మేడారం లో పూజారుల కుటుంబాలు పెరిగినవి కనుక జాతర ద్వారా వచ్చే ఆదాయం 50 శాతంకీ పెంచాలి భక్తులకు శాశ్వత అభివృద్ధి పనులు చేయాలి అన్నారు.

ట్రస్టు బోర్డు కమిటీలో 3 నుండి 7 గోత్రం 2026లో జరిగే జాతరకు కేంద్ర మంత్రులు,ప్రధాన మంత్రి కూడా సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించాలి కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోరచ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్య జోహార్, గుగులోతు స్వరూప,జిల్లా ఉపాధ్యక్షులు భర్త పురం నరేష్,జినుకుల కృష్ణాకర్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు జాడి వెంకట్,నగరపు రమేష్ మండల లవన్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో
# గెలుపే లక్ష్యంగా పని చేయాలి



### పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్

తాడ్వాయి సెప్టెంబర్ 28మేజర్ న్యూస్ సూర్య : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్ అన్నారు.ఆదివారం మేడారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సమన్వయంతో పనిచేయాలనీ పార్టీ నిర్ణయించిన అభ్యర్థులకు అండగా ఉండి గెలిపించుకో వాలని ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెల్లాలని సూచించారు. ఎన్నడూ లేని విధంగా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరపై ప్రత్యేక దృష్టి పెట్టి మంత్రి సీతక్క చొరవతో 150 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,మాజీ ఎంపిటీసీ బత్తిని రాజు గౌడ్,సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, జిల్లా కార్యదర్శి తాండాల శ్రీను, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న,మండల సీనియర్ నాయకులు కడారి లక్ష్మయ్య, ఎనగందుల బాపు రెడ్డి,దేవుల పల్లి రాజయ్య,కారెంగుల రాంబాబు,సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్,నూనవత్ శ్రీను,కల్వల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి,సెప్టెంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పెరికేడ్ గ్రామ పరిధిలోని గుంటూరుపల్లి లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి దశ దిన కర్మ లో మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని వీరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గారే నర్సయ్య, జాజు నాయక్,లేతాకుల రంగా రెడ్డి,చిన్నాల రాజబాబు,బండి రాజబాబు,పోగులకొండ వేణు,కుళ్ళ వెంకన్న,చందు రాము తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పై కుప్పలు కుప్పలుగా ఉల్లి గడ్డ ల వ్యర్థాలు

### కోతుల స్త్వైర విహారం పంటలు నాశనం



రాయపర్తి,సెప్టెంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని మైలారం రాయపర్తి మధ్యలో పెట్రోల్ పంపు సమీపంలో ఉన్న వరంగల్ –ఖమ్మం జాతీయ రహదారి పై ఉన్న బ్రిడ్జి కి ఇరువైపుల ఉల్లిగడ్డల వ్యాపారులు ఉల్లిగడ్డల వ్యర్థాలను బస్తాలలో కుప్పలు కుప్పలుగా పడ వేస్తున్నారు.దీంతో ఉల్లి గడ్డల వ్యర్థాలు ఉన్న బస్తాలను కోతులు తమ చిలిపి చేష్టలతో అట్టి బస్తాలను చింపి పంటపొలాలకు లాక్కెళ్లి తమ వరి పంటను నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆదివారం మండల కేంద్రానికి చెందిన ఫేరోజ్ అనే రైతు తమ పంట పొలాల్లోని కోతులు ఉల్లిగడ్డల వ్యర్థాలను తీసుకువెళ్లి తమ వరి పంటలను నాశనం చేశాయని ఆవేదన వ్యక్తం చేశాడు .గ్రామ పంచాయితీ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉల్లి గడ్డల వ్యర్థాలు వేసే వారిపై చర్యలు తీసుకోవాలని మా పంటలను కోతుల బెడద నుండి కాపాడాలని రైతులు కోరుతున్నారు

## బాణావత్ వనజకు సన్మానం



గీసుగొండ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డిప్యూటీ కలెక్టర్ గా అపాయింట్మెంట్ ఆర్డర్ అందుకున్న బాణావత్ వనజకు,ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కాగా బాణావత్ వనజ గత మార్చిలో కృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టిఎస్ పీఎస్ ద్వారా జూనియర్ లెక్చరర్ గా పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలుగా నియమకమయ్యారు.అందులో భాగంగా వనజకు అసోసియేషన్ పక్షాన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు .కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, చందా రమణాకర్,పి.ఉమారాణి,బి. హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## నిండుకుండలా గణప సముద్రం సరస్సు

**29 అడుగులకు చేరిన నీటిమట్టం**

**మత్తడి కి మరో అడుగు దూరం**

**పూర్తిస్థాయి నీటిమట్టంతో జళకళ**



గణపురం, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల నిర్మించిన గణప సముద్రం సరస్సు నిండుకుండలా దర్శనమిస్తుంది. వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో సరస్సుకు జళకళ సంతరించుకుంది. సరస్సు పూర్తిస్థాయి నీటిమట్టం 30 అడుగులు కాగా శనివారం సాయంత్రానికి నీటిమట్టం 29 అడుగులకు చేరింది. మరో అడుగు నీరు చేరితే మత్తడితో సరస్సు కనువిందు చేయనుంది. గత సంవత్సరం కూడా సరస్సు నీటిమట్టం 30 అడుగులకు చేరినప్పటికీ వర్షాలు నిలిచిపోవడంతో మత్తడి పడలేదు. గత వారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు రేగొండ మండలం బాగిర్తిపేట రామన్నగూడెం చెరువు బుద్ధారం వంగపల్లి వాణి చెరువులు మత్తడి పోస్తుండడంతో భారీగా వరద నీరు గణపసముద్రం సరస్సులోకి చేరుతుంది. రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయి 30 అడుగుల నీటిమట్టానికి చేరుకునే అవకాశం ఉంది.

# దేశసేవ పథంలో భగత్ సింగ్ స్ఫూర్తి

**దుర్గామాత కరుణ- మాన్ కి బాత్ మార్గదర్శనం**

**మండల పార్టీ అధ్యక్షుడు - కొంగర రవి**

గీసుగొండ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): దేశసేవ పథంలో భగత్ సింగ్ స్ఫూర్తిదాయకమని మండల పార్టీ అధ్యక్షుడు కొంగర రవి అన్నారు. మండలంలోని వంచనగిరి గ్రామంలో 172 బూత్ లో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ మాన్ కి బాత్ కార్యక్రమం ద్వారా దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయంగా తిలకించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొంగర రవి మాట్లాడుతూ ప్రధాని దూరదృష్టి,దేశ అభ్యున్నతికి చేస్తున్న కృషి ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు.చీట్ మహాపర్వు యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చే ప్రయత్నం, ఆర్ఎస్ఎస్ శతాబ్దోత్సవ ప్రస్తావన,వోకల్ ఫర్ లోకల్ పిలుపు మనందరికీ ప్రేరణనిచ్చే అంశాలని పేర్కొన్నారు.అదే విధంగా,దేశ భక్తుడు విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన త్యాగాలను స్మరించుకుని,ఆయన ధైర్యసాహసాలు దేశభక్తి జ్వాలలను రగిలించాయని ,యువత ఆయన స్ఫూర్తితో జాతి సేవలో ముందుకు సాగాలని పిలుపుని



చ్చారు.ప్రస్తుతం కొనసాగుతున్న దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గామాత ఆశీర్వాదాలతో దేశం అభివృద్ధి చెందాలని, సమాజంలో సత్యం-ధర్మం విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొంగర రవికుమార్,మాన్ కి బాత్ కన్వీనర్,కో కన్వీనర్ కోట శివకుమార్,సల్ల శ్రవణ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు అడువల అఖిల్, 172 బూత్ అధ్యక్షుడు చుక్కకార్తీక్,జెట్టి రాజేష్,మొకిడే వంశీ,బొల్లం భాస్కర్, వంకుడొతు సురేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించాలి

**క్రీడలను ప్రారంభించిన ఏటూరునాగరం ఐటిడిఏ డిఎంహెచ్ఓ కోరం క్రాంతికుమార్**

తాడ్వాయి సెప్టెంబర్ 28మేజర్ న్యూస్ సూర్య : గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించాలని ఏటూరునాగారం ఐటిడిఏ డిఎం హెచ్ఓ కోరం క్రాంతికుమార్ అన్నారు.ఆదివారం మండలంలోని రంగాపురం స్కూల్ మైదానంలో కరకగూడెం,పినపాక, మణుగూరు, ఆళ్ళపల్లి,గుండాల ,తాడ్వాయి ఏడు స్థాయి విపిఎల్-5 ఆక్షన్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలో అణిముత్యం లాంటి క్రీడాకారులు ఉన్నారని,గ్రామంలో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయాలంటే ఇలాంటి క్రీడలు నిర్వహించాలని తెలిపారు. ఐపీఎల్ తరుణంలో పట్టణంలో జరిగే ఆక్షన్ క్రికెట్ టోర్నమెంట్ మా ప్రాంతంలో నిర్వహించడం గొప్ప ఆలోచన అని మేనేజ్మెంట్



ను అభినందించారు.మొదటి మ్యాచ్ కళ్యాణ్,రెండోవ మ్యాచ్ సీఎస్కే, ప్రాంచెస్ జట్లు గెలిచి,మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఆవారడ్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇర్ప సూర్యనారాయణ, చెన్నూరు శేషబాబు,గుమ్మడి ముత్తయ్య, దాసరి శివానందు, రామనాథం, వెంకన్న,స్వామి టోర్నీ నిర్వహకులు రంజిత్,సుధాకర్, గోపి, శివ, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గా మాత కు పూజలు

**శ్రీ మహా చండీ అవతారం రూపంలో భక్తులకు దర్శనం**

గణపురం రూరల్ సెప్టెంబర్ 28మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7 వ రోజు ఆదివారం దుర్గామాతకు ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రకాల ప్రసాదాలను అమ్మవారికి సమర్పించారు అనంతరం దుర్గామాత శ్రీ మహా చండీ అవతార రూపంలో భక్తులకు





దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అర్చకులు వినయ్ అందజేశారు.





# శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు



### చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

### దసరా వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

### కాటారం డిఎస్పి సూర్యనారాయణ

### కొయ్యూరు లో కార్డెన్ సర్చ్

మల్హార్, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జున రావు ఆధ్వర్యంలో కొయ్యూరు ఎస్ఐలు వడ్లకొండ నరేష్, రాజన్, కాటారం ఎస్ఐ లు శ్రీనివాస్,మానస, మహేష్ లు పోలీసు సిబ్బందితో కలిసి కొయ్యూరు గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ ఈ కార్డెన్ సెర్చ్ లో భాగంగా మొత్తం 7 నంబర్ ప్లేట్ లేని వాహనాలు, 25 డాక్యుమెంట్స్ లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ సార్ మాట్లాడుతూ ప్రజలకు గుడుంబా, గంజాయి వంటి చెడు వ్యసనాలకు యువత, ప్రజలు దూరంగా ఉండాలని అన్నారు. అలాగే సైబర్ క్రైమ్, ఆధునిక నేరాలపై, మోటార్ వెహికల్ కి సంబంధించిన నియమాలు, సీసీ కెమెరాలు, డయల్ 100 గురించి



ప్రజలకు అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వ్యక్తులైన కఠినంగా వ్యవహరించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ దసరా పండుగని ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి గొడవలు జరగకుండా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, టీజీఎస్పీ కానిస్టేబుళ్లు, కొయ్యూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్: భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ని ఆదివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈనెల 24న జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం తెలిసిందే.కాగా ఆదివారం జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన కమిటీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి నూతన జిల్లా కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కోశాధికారి మండల రాంబాబు, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు పుల్ల సృజన్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి మండపంలో ఆయుధ పూజ

స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధిలోని చాగల్లులో పద్మశాలి కాలనీ వినాయక మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా మండపంలో ఆయుధపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జనగామ జిల్లా కన్వీనర్ గోనెల రమేష్, కో కన్వీనర్ గుర్రపు అరవింద్, జిల్లా సురక్ష ప్రముఖ్ ఇనుగాల గణేష్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ స్టేషన్ ఘనపూర్ ప్రఖండ కార్యదర్శి కత్తి శ్రీనివాస్, చిలుపూర్ మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బలంతుల కిషన్, చిల్పూర్ మండల బజరంగ్ దళ్ ప్రముఖ్ పెసరు అనిల్, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులుగా అవార్డులు

### కుమారస్వామి, జయ లకు

### రాష్ట్ర స్థాయి జెట్ ఇన్నోవేషన్ అవారడ్స్





మల్హార్, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : విద్యారంగంలో ఇన్నోవేటివ్ గా మంచి విశేష సేవలందించిన వారికి ప్రతి ఏటా జటాధార ఎడ్యుకేషనల్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో జెట్ ఇన్నోవేటివ్ అవారడ్స్ ప్రధానం చేస్తుంది. దానిలో భాగంగా 2025 సంవత్సరంలో ఈ అవార్డుకు 300 వరకు అప్లై చేసుకోగా వారిలో 50 మంది ఇన్నోవేటివ్ టీచర్స్ ను ఎంపిక చేసింది. వారిలో మన జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వనపర్తి కుమారస్వామి,స్కూల్ అసిస్టెంట్(ఫిజికల్ సైన్స్) మరియు భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారం డి.యన్.టి. ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జయ,ఎస్.జి .టి ఎంపిక కావడం విశేషం. వీరు సెప్టెంబర్ 29 న సోమవారం హైదరాబాద్ సికింద్రాబాద్ లోని హరిహర కళాక్షేత్రంలో జరిగే అవార్డు ప్రధానోత్సవంలో పాల్గొని అవార్డ్ తీసుకునే శుభ సందర్భంలో పలువురు అభినందనలు తెలుపుతున్నారు. దానిలో భాగంగా తాడిచర్ల, గొల్ల బుద్ధారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు.

## గ్రూప్ -2 కు ఎంపికైన బావుసింగ్ పల్లి వాసి రామారావు ఎంపీఓ గా పోస్టింగ్



చిట్యాల, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్: గ్రూప్ -2 పోటి పరీక్షలలో ప్రతిభ కనబరిచి మల్టీజోన్ లో ఏడవ ర్యాంకు సాదించి ఉద్యోగం పొందాడు. మండలంలోని భావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రామారావు గ్రూప్ 2 కి ఎంపికైనాడు. గ్రామానికి చెందిన పుల్లూరి రమ, భీమ్ రావు దంపతులకు రామారావు, సోదరి ఉన్నారు. రామారావు బీటెక్ చదువుతూ ఆరు ఏళ్లు గా సివిల్స్ కోసం కష్టపడి చదివాడు. 2024 ఏడాదిలో నిర్వహించిన గ్రూపు 2 లో పోటీ పరీక్షలు రాశారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో కాలేశ్వరం మల్టీజోన్ 1 లో ఏడవ ర్యాంకు సాధించి ఎంపీఓ గా ఉద్యోగం సాధించినట్లు రామారావు తెలిపారు. బావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన రామారావు గ్రూప్ 2 కు ఎంపికై ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై కడియం గ్లోబల్ ప్రచారం

**మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య**

**కాంగ్రెస్ బార్ కి కార్డు కరపత్రాలు ఆవిష్కరణ**

**బిఆర్ఎస్ ప్రభుత్వంలోని గ్రామాల అభివృద్ధి**

**బిఆర్ఎస్ ఓట్లతో కలిసిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి**

**ఘణపురం నియోజకవర్గం లోని కడియం కు రాజకీయ సమాధి**

**గత ప్రభుత్వ పనుల నిధుల విడుదలకు 30% కమిషన్ల వసూలు**



జఫర్ గడ్, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాయని, నియోజకవర్గ అభివృద్ధిపై జీవోలు చూపి కాంగ్రెస్ గత ప్రభుత్వంలో చేసిన పనులు కూడా తన ఖాతాలో వేసుకుని మసిపూసి మారేడు కాయ చేసి కడియం శ్రీహరి గ్లోబల్స్ ప్రచారం చేసుకుంటున్నాడని మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య విమర్శించారు. ఆదివారం మండలంలోని రఘునాథ్ పల్లి ,కూనూర్ , ఉప్పుగల్ , తమ్మడపల్లి ఐ, తిమ్మంపేట, లక్ష్మీ నాయక్ తండ, జాఫర్ గడ్, ఓబులాపూర్, ముగ్ధం తండా, తిమ్మాపూర్ హిమ్మత్ నగర్, తమ్మడపల్లి జి, షాపల్లి, సూరారం, తీగారం గ్రామాలలో రెండో విడత ఇంటింటికి బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమాలు ఇంటింటికి కేసీఆర్ పథకాలు అనే కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పాటు 22 నెలలు కావస్తున్న ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డుల కరపత్రాలను రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ ఆదేశాలతో ఇంటింటికి పంపిణీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు పంపిణీ చేసి ప్రతి గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, సేగ్రిగేషన్ షెడ్డు నర్సరీలు పల్లె ప్రకృతి వనాలు ఇంటింటికి మిషన్ భగీరథ తో మెనీరాల్ వాటర్ పంపిణీ, మిషన్ కాకతీయ చెరువుల మరమ్మతులు చేసి ప్రతి ఇంట్లో వితంతువులకు వృద్ధులకు పింఛన్లు పెంచిన ఘనత కేసీఆర్ దేనని ఆయన గుర్తించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ బాకీ కార్డుల చూపించి నిలదీయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలోనే 90% పూర్తయిన దేవాదుల ప్రాజెక్టు ప్రాజెక్టు నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పైసా నిధులు విడుదల చేయలేదని ఆయన తెలిపారు గత ప్రభుత్వంలో మంజూరు చేసిన పనులకు 30% కమిషన్ పర్సంటేజ్ ల కోసం మంత్రులు ,ఎమ్మెల్యేలు ప్రత్యేక ఖాతాలు తెరిచారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిపాయమైపోయిందని ఆయన విమర్శించారు. హంగు ఆర్భాటంతో ఇంటిగ్రేటెడ్ స్కూలు వర్చువల్ గా ప్రారంభించి ఇప్పటివరకు కనీసం టెండర్లు కూడా పూర్తి చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ నిధులు విడుదల చేయడం లేదని ఆయన విమర్శించారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మన డిమాండ్ చేశారు. లేనియెడల కడియం శ్రీహరికి స్టేషన్ ఘన్పూర్ లోనే రాజకీయ సమాధి కడతామని అనే హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి పసునూరి మహేందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్ రెడ్డి, మాజీ రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి నజీర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకారపు యాకయ్య, పెంతల రాజ్ కుమార్, మండల మహిళ అధ్యక్షురాలు గోలి కవిత, ప్రధాన కార్యదర్శి అనిత, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్, కొత్వాల్ కుమార్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత అమ్మవారి మండపం వద్ద మహా అన్నదానం

జఫర్ గడ్, సెప్టెంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఓబులాపురం గ్రామంలోద జఫర్గడ్ మండల కేంద్రానికి చెందిన బజ్జురి రేవతి సంతోష్ కుమార్ ల సహకారంతో గ్రామ యువజన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవాని మాత మాలదారులు దుర్గ యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దేశభక్తి సమాజ సేవ పెంపొందించుకోవాలి

**బిజేపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్**



వర్ధన్నపేట సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : యవత దేశభక్తిని పెంపోందించుకోవడంతో పాటు దేశసేవకు, సమాజసేవకు అంకితం కావాలని బిజేపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఆర్ఎస్ఎస్ అనుబంధ కమిటీ తెలంగాణ ఉపాధ్యాయ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని బారతీయ నాటక కళాసమితి ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ శత సంవత్సర వేడుకలు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వయం సేవకులు చేసిన యోగ, లాఠీ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విజయదశమి సందర్భంగా ఆయుధపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సమరస్యత, పర్యావరణ పరిరక్షణచ స్వదేశిని ప్రోత్సహించడం వంటి పంచపరివర్తన్ లక్ష్యాలను యువత ముందుకు తీసుకెళ్లాలని వారు సూచించారు. అనం తరం పూర్వ కర్యకర్త మాశెట్టి సోమయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వయం సేవక్లు కొండేటి సత్యం, పెద్దూరి రాజు, చెన్న శ్రీధర్, దేవేందర్రావు, ఐత రవి, చెన్న వెంకన్న, వడ్లకొండ మణిదీప్, సతీష్ రంగరావు, రజిత్, రవి, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు చీరల పంపిణీ

**- 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన సమ్మి గౌడ్**



కేసముద్రం,సెప్టెంబర్ 28:తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోలాటాలు వేయనున్న మహిళలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ చీరలను అందజేశారు.కేసముద్రం మండలంలోని,ఉప్పరపల్లి,అర్పణపల్లి, అమీనాపురం గ్రామాలకు చెందిన కోలాటం వేయనున్న 100 మంది మహిళా మణులకు ఎసల్ల సత్యనారాయణ, చాగంటి రాము,పబ్బతి సారంగం,మోడెం రాజుహరిణి,ఎర్రంశెట్టి అశోక్ ల ఆధ్వర్యంలో తమకు ఏకరూప చీరలు కావాలని మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అడుగగా ఆడబిడ్డలందరికీ అన్నలా అండగా ఉంటానని వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని చీరలను అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆడబిడ్డలందరూ తనకు అక్క చెల్లెళ్ళు అని, వారిని తన తోబుట్టువు లుగా భావించి అడగగానే చీరలను అందజేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని,నా అనేవారికి ఏ విషయంలో నైనా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఆనందం లోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా కోలాటం మహిళలు మాట్లాడుతూ...అన్న మీ గొప్ప మనసుకు మీ





ఔన్నత్యానికి మేము కృతజ్ఞతగా ఉంటామని, ఒక అన్నగా, ప్రతి కుటుంబానికి కొడుకులా మీరు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలు మరువలేనివని, మీ ఆశయాలకు మేము ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, లక్కాకుల సత్య నారాయణ, ఎసల్ల సత్యనారాయణ,చాగంటి రాము, మోడెం రాజు, పబ్బతి సారంగపాణి, కట్టన్న,విజేందర్ గౌడ్, గంధసిరి వెంకట్,రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతు ఆగమాగం!

**- నష్టపరిహారం పైనే ఆశలు**
**- పంట నష్టపరిహారం అందించాలని కోరుతున్న రైతులు**





దంతాలపల్లి,సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): గత 20 రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి రైతు ఆగమాగం అవుతున్నాడు. అధిక వర్షాలకు పత్తి పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. ముఖ్యంగా పత్తి పంటకు వెరుకుళ్లు తెగులు ఆశించి పూతకాయ దశలో ఉన్న పత్తి పంట దెబ్బతింది, భూమిలో తేమశాతం ఎక్కువై పూత పూయడం లేదు,పిందెలు కాయలు రాలిపోతున్నాయి, పురుగు ఉధృతి అధికమవుతుంది.మందులు పిచికారి చేసిన కొది సేపటికే మళ్లీ వర్షాలు కురుస్తుండడంతో మార్పు రావడం లేదు. తెగుళ్ళు అంతకంతకు విస్తరిస్తున్నాయి.దిగుబడి కూడా గణనీయంగా పడిపోయే అవకాశం ఉంది.పంటల సాగుకు ఎకరాకు 30 వేల నుంచి 40 వేల వరకు ఖర్చు చేశారు. పత్తి, మిరప,వేరుశనగ పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. ఇప్పుడు వర్షాలు కురవకపోయిన పంటలు కోలుకునే పరిస్థితుల్లో లేవు.ప్రభుత్వ పరంగా సహాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

**రైతు బానోతు బొజ్యా : తేజ తండా బొడ్లాడ**



రోజుల తరబడి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వర్షాలతో భూమిలో తేమశాతం ఎక్కువై పత్తి పంటలకు వేరుకుళ్ళు రావడంతో మొక్కలు బలహీన పడుతున్నాయి.అదే విధంగా తెగుళ్లు పురుగులు ఆశించి పంటలను దెబ్బతీస్తున్నాయి దీని వలన అపారంగా నష్టపోయాం. సుమారు 6 ఎకరాల పత్తి పంట వేశాను తీవ్రంగా నష్టపోయానని పంట నష్టపరిహారం అందించి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**- తిరుమల ప్రభాకర్ రెడ్డి**



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 28. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయడం దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి అని, దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కుల సర్వే నిర్వహించి,అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి,తాజాగా జీవో జారీ చేయడం ద్వారా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రాజ్యాధికారాన్ని కల్పిస్తోందని తెలిపారు.ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతోగానో ఉందని అన్నారు.ప్రతి బీసీ బిడ్డ,యువత కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పుసులూరు రంగయ్య మరణం పార్టీకి తీరని లోటు

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి**






బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 28. బయ్యారం మండల సిపిఐ మాజీ కార్యదర్శి పుసులూరి రంగయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఆయన భౌతిక గాయానికి ప్రముఖుల ఘన నివాళులు అర్పించారు.అనంతరం రంగయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం అనేక పోరాటాలలో పాలుపంచుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని అన్నారు. బయ్యారం మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే వారని, కార్మికుల, ఉద్యోగస్తుల పేద ప్రజల పక్షాన నిలబడి బయ్యారం మండలంలో తనదైన ముద్రవేశారన్నారు. అనునిత్యం పేద ప్రజల పక్షాన పోరాటాలు చేసి, తెలంగాణ ఉద్యమంలో కూడా ఆయన పాత్ర మరువలేదన్నారు.ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆయన ఆశయాలను ముందుకు తీసుకు పోతామని బి.విజయసారథి అన్నారు.రంగయ్య అంతిమయాత్రలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్ సారథి రెడ్డి,నల్లు సుధాకర్ రెడ్డి,కట్టబోయిన శ్రీనివాస్, చిన్న చంద్రన్న, సారయ్య, నాగయ్య, సారిక శ్రీను,జంపాల వెంకన్న,నాదేండ్ల పద్మ, పెరుగు కుమార్,చింత కుంట్ల వెంకన్న,మామిండ్ల సాంభ లక్ష్మి, నెల్లూరి నాగేశ్వర్ రావు,కర్ణం రాజన్న, తండా సందీప్, రమేష్, కళింగ రెడ్డి, రాజు, శ్రీను, రమేష్, బిక్షం, ఇంకా వందలాదిమంది కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఘనంగా భగత్ సింగ్ జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్):-జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ లోనీ భగత్ సింగ్ చౌక్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి భగత్ సింగ్ ఆలోచన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చిన భగత్సింగ్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్.ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ జయంతి సందర్భంగా జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ లో నీ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా ఈ విగ్రహానికి ఏర్పాటు చేయడానికి కృషి చేసినటువంటి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరబోయిన పాండు యాదవ్ గారిని అభినందించారు ఇక్కడ ఉన్న ప్రజలు యువత భారతదేశం కోసం బ్రిటిష్ వాళ్ళతో పోరాడి చిన్న వయసులో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ ఆలోచన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని భారతదేశం క్లిష్ట సమయాల్లో భారత్ పౌరులందరూ ఏకధాటిపై ప్రజలను దేశాన్ని కాపాడాలని దేశం మనకేమిచ్చింది కాదు అని దేశం కోసం మనమేం చేశామన్నది ముఖ్యమని భగత్ సింగ్ చెప్పిన నన్ను చంపగలరు కానీ నా ఆశయాలను చంపలేరు నేను లేకపోవచ్చు కానీ నా ఆశయాలను కొనసాగించేందుకు భారతదేశ ప్రజలు యువత దేశానికి అండగా నిలబడాలని ఈ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువజన నాయకులు ప్రజలు పాల్గొన్నారు.భగత్ సింగ్ జయంతి సందర్భంగా పాల్గొన్న టీం సభ్యులు మాజీ వార్డ్ కౌన్సిలర్ మారబోయిన పాండు యాదవ్,అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, అర్జున్ సింగ్, గండి నాగరాజ్, కొంతం శ్రీనివాస్,తాళ్ళపల్లి వాసు,మల్లోజు గిరి, పండుగ నరేష్, గంగారబోయిన మల్లేష్,బొట్ల సాయి, బర్ల ఆంజనేయులు, గట్టుపల్లి బాలస్వామి, మద్దెల కార్తీక్, మహమ్మద్ అఫ్రోజ్, చెల్లోజు నవీన్, వద్దేపల్లి సాయి,పోచంపల్లి శివ,సంతోష్, మోతే శ్రీకాంత్, సర్దార్ రష్తర్ సింగ్, గొల్లూరి చందు, చిక్కుడు నాగేష్, దుసరి శివకృష్ణ, సంషేర్ సింగ్, కీర్తన్ సింగ్, హరి సింగ్, బల్జిత్ సింగ్,బోట్ల శాంసన్, మరియు తదితరులు పాల్గొన్నారు



# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

# ముఖ్యమంత్రి సహాయ నిధి

### - బత్తిని అశోక్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు

లింగాలఘనపురం సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : లింగాల గణపురం మండల కేంద్రంలో నెల్లుట్ల గ్రామం గోపగోని నాగారాజు గారి కుమార్తె అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతుండగా మాజీ ఉపముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి దృష్టికి మాజీ జెడ్పీటీసీ సభ్యులు శ్రీ గుడి వంశీధర్ రెడ్డి ద్వారా స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ బత్తిని అశోక్ కుమార్ గౌడ్ సమాచారం అందించగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2.50 లక్షల ఏల్ వో సి మంజూరి అవ్వగా నేడు గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ బత్తిని అశోక్ కుమార్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీ గుడి వంశిధర్ రెడ్డి, గారికి ధన్యవాదాలు తెలిపారు.వారితో పాటుగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగా రమేష్, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ తుపాకుల వెంకటేష్, సీనియర్ నాయకులు మారబోయిన ఉప్పలయ్య, అంబాల యాదగిరి, కొయ్యడ రామచంద్రం, కడకంచి గట్టయ్య, బండి పాపయ్య, శివరాత్రి వెంకటేష్, కొత్తకొండ గంగాధర్, గొరిగేసందీప్, పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం



జనగామ టౌన్ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : జనగామలో యూనిట్ సర్వసభ్య సమావేశం మరియు యూనిట్ ఎన్నికలు ఈ రోజు నిర్వహించడము జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎన్. మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిబాబు సమక్షంలో మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ రామన్న సీనియర్ సభ్యులు మరియు మాజీ రాష్ట్ర బాధ్యులు శ్రీ వి యాదవ రెడ్డి పాల్గొనగా ఎన్నికల అధికారులుగా టి మల్లికార్జున్ మరియు బి శంకరయ్య నిర్వహణలో ఈరోజు ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో జనగామ యూనిట్ అధ్యక్షులు: కసిరెడ్డి మహబూబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి: కొక్కొండ జగదీశ్వర చారి,ఆర్థిక కార్యదర్శి: హుస్సేన్ రియాజుల్లా అసోసియేట్ అధ్యక్షులు వి విజయకుమార్,ఉపాధ్యక్షులు ఆజం అలీ,మహిళా ఉపాధ్యక్షురాలు: జి ఉమాదేవి,సంయుక్త కార్యదర్శి: టీ జ్ఞానేశ్వర్ఆర్గనైజింగ్ సెక్రటరీ: ఆర్. లక్ష్మణ్,ప్రచార కార్యదర్శి: బి కృష్ణమూర్తి,జిల్లా కౌన్సిలర్లుగా శ్రీమతి జి రమాదేవి, ఎం నిరంజన్ రెడ్డి, శ్రీమతి వి విమలాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా దన్యవాదాలు.

# మలేషియలో ఇంటర్నేషనల్ విశిష్ట సేవా పురస్కారం అందుకున్న డాక్టర్ భాస్కర్ పవార్





దేవరుప్పుల సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల సుపరిచితులు కొడకండ్ల మండలంలోని చింత బావి తండాకు చెందిన డాక్టర్ భాస్కర్ పవర్ మలేషియా దేశం కూవ్లా లుంపూర్ పట్టణం షహ ఆలం సెలెంగోర్ లోని డాటో యహయా అహ్మద్ ఆడిటోరియుం నందు యునైటెడ్ హెరిటేజ్ అర్ట్స్ కల్చరల్ మలేషియా తెలంగాణ అసోసియేషన్ మైట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా కల్చరల్ ఫెస్టివల్ లో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ అఫ్ రికార్డ్ తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ పవార్ అంతర్జాతీయ విశిష్ట పురస్కారం అవార్డు ను తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రష్మి ఠాకూర్ మిస్ ఆసియా ఇంటర్నేషనల్ బ్రాండ్ అంబాసిడర్ ఇండియన్ హ్యాండ్లూమ్ యునైటెడ్ హెరిటేజ్ అర్ట్స్ కల్చరల్ ఆర్గనైజషన్ చీఫ్ దేవులపల్లి పవన్ కుమార్ మలేషియా డెలిగేట్స్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్బంగా డాక్టర్ భాస్కర్ పవార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు గురించి వివరిస్తూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ తెలంగాణ వారసత్వన్ని ప్రపంచంలో చాటి చెప్పే పండగ బతుకమ్మ పండగ బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ ఈదో పూల పండగగా ప్రకృతిని పూజించే పండగ తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధతో పూజించే పూల పండగ బతుకమ్మ పండగ అలాగే తెలంగాణ రాష్ట్రంలో బంజార (లంబాడ) బతుకమ్మ (తీజ్ పండగ) అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధతో 11 రోజుల పాటు నియమ నిష్టలతో విహాహం కాని అమ్మాయిలు ఏర్పాటు చేసినటువంటి వెదురు బుట్టలోని గోధుమ మొక్కలను ఉదయం మధ్యాహ్నం సాయంత్రం నీళ్లు పోస్తూ శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మేరమా యాడిని పూజిస్తారు. ఆలా 11వ రోజు గోధుమ మొక్కలను సాయంత్రం వేళా చెరువు మొదలగు వాటిలో నిమజ్జనం చేస్తారు. ఈ అంతర్జాతీయ సదస్సు స్ఫూర్తితో రేపటి తరం వారిలో అజ్ఞానం తగ్గించి జ్ఞానాన్ని ఇచ్చే సంస్కృతి, సంప్రదాయాలు నేర్పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఛాంబర్ అఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రతినిధులు సుప్రసిద్ధ ప్రముఖ గాయకులు సుప్రీం శేఖర్ సినీ కొరియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా

# మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ



వరంగల్, సెప్టెంబర్, 28 మేజర్ న్యూస్, ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో భద్రకాళి ట్యాంక్ బండ్ నుంచి నిట్ కాలేజీ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెడికవర్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ షఫీ పాలగిరి, డాక్టర్ శ్రవణ్ కుమార్ రాంపల్లి, ఫిజిషియన్ డాక్టర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా నిట్ వరంగల్ రిజిస్ట్రార్ మెహతా , డాక్టర్ రాధా రుక్మిణి , వరంగల్ సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు, మెడికవర్ హాస్పిటల్స్ మార్కెటింగ్ హెడ్ హరినాథ్ , మేనేజర్ ప్రవీణ్ కుమార్ లు హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ షఫీ పాలగిరి , డాక్టర్ శ్రవణ్ కుమార్ రాంపల్లి లు మాట్లాడుతూ "రోజూ సైకిల్ తొక్కడం, వ్యాయామం చేయడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులను సులభంగా నివారించుకోవచ్చునని తెలిపారు. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఇది అత్యుత్తమ మార్గం" అని తెలిపారు. మెడికవర్ వైద్యులు సైక్లిస్టలకు, నిట్ సిబ్బందికి సి.పి.ఆర్. శిక్షణను అందించారు. అలాగే గుండె ఆరోగ్యానికి సంబంధించిన 65 వందల విలువైన ప్రత్యేక హెల్త్ ప్యాకేజీని కేవలం రూ. 999 కి అందిస్తున్నామని మెడికవర్ మార్కెటింగ్ హెడ్ ప్రకటించారు. ర్యాలీలో సుమారు 150 మందికి పైగా సైక్లిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





# గ్రామాల్లో అగ్ర నాయకులకు షాక్ ఇచ్చిన రిజర్వేషన్

### - బరిలో నిలిచేందుకు ఆసక్తి ఉన్న నేతలకు రిజర్వేషన్ అనుకూలించక షాక్



నడికుడ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలం తోపాటు పరకాల ప్రాంతంలో శనివారం అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఇప్పటివరకు గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ బిజెపి పార్టీలలో కీలకంగా పనిచేస్తున్న నాయకులకు రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలాగైనా బరిలోకి నిలవాలని ఇప్పటినుండే ప్రయత్నాలు చేశారు. గతంలో సర్పంచ్ గా ఎన్నికైన నాయకులు తాము పదవిలో ఉన్నప్పుడు లక్షల్లో డబ్బులు ఖర్చు చేయడం అభివృద్ధి పనులు చేసి రికార్డులు చేసుకున్నప్పటికీ నిధులు లేకపోవడంతో బిల్లులు రాక ఆందోళన కార్యక్రమం చేపడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి సర్పంచులు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రి,ఎమ్మెల్యేలు మంత్రుల వరకు వినతి పత్రాలు అందజేస్తూ వివిధ పద్ధతిలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అయినప్పటికీ వారికి బిల్లులు లభించక ఆందోళన చెందుతున్న క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం అధికారులు రిజర్వేషన్లు ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో రిజర్వేషన్లు అనుకూలించక పోటీ చేసే అవకాశం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. నడికుడ మండలానికి చెందిన ఒక అగ్రనేత గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అనేక ప్రయత్నాలు చేసి కనీసం జడ్పిటిసిగా గెలుపొంది జిల్లా పరిషత్ చైర్మన్ కావాలని తీవ్ర ప్రయత్నాలు చేయడం అందులో భాగంగా పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న క్రమంలో అధికారులు ప్రకటించిన అ రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో ఇతర ప్రాంతాల నుండి బరిలోకి గెలిచేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే రేవూరి. ప్రకాష్ రెడ్డి ముఖ్య అనుచరులు స్థానిక సంస్థ ఎన్నికల్లో తాము బరిలో నిలిచి గెలుపొందాలని ప్రయత్నాలు చేస్తుండగా ఆయా గ్రామాలలో రిజర్వేషన్లు తమకు అనుకూలించకపోవడంతో తమ అనుచరులను బరిలోకి నిలిపి గెలిపించుకునే ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం. గతంలో బారాస ఇప్పుడు కాంగ్రెస్ లో కీలకంగా పనిచేస్తున్న నాయకులు ప్రతి గ్రామంలో జరిగే కార్యక్రమంలో ముందుండి పార్టీ ప్రచారాన్ని పూర్తిస్తాయిలో చేపడుతున్నారు. రిజర్వేషన్లకు అనుకూలంగా ఉన్న నేతలు పోటీ చేయాలని భావిస్తుండగా ఆర్థిక స్తోమత ఉన్నవారు మాత్రం బరిలో నిలిచేందుకు మార్గాలను అన్వేషిస్తుండగా వివిధ వ్యాపార వర్గాల వారు గతంలో రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు సైతం బరిలో నిలిచేందుకు గల మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా అధికారులు ప్రకటించిన రిజర్వేషన్ మాత్రం బడానేతలకు రాజకీయ నేతలకు షాక్ ఇచ్చిందని చెప్పాలి. రిజర్వేషన్లు అభ్యర్థులను ఎంపిక ప్రక్రియ సైతం కష్టతరంగా మారుతున్నట్లు రాజకీయ నాయకుల ద్వారా తెలుస్తుంది.

## వీధిదీపాలను బహుకరించిన మాజీ సర్పంచ్




గూడూరు సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని దుబ్బగూడం గ్రామపంచాయతీ కి మాజీ సర్పంచ్ ధరావత్ సరిత బాలాజీ దసరా పండగ సందర్భంగా 85 వీధి దీపాలను బహకరించారు ఈ కార్యక్రమంలో తేజ వత్ రవి, బానోత్ రవి, నువ్వు బిచ్చ ధరావత్ వెంకన్న పాల్గొన్నారు.

## శ్రీ మహాచండీ దేవి రూపంలో దర్శనం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్):- జనగామ పట్టణంలో బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహెూత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహా చండి దేవి రూపంలో దర్శనమిచ్చారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శక్తి స్వరూపిణి అయిన దేవిని ఈ పూజలో స్మరిస్తూ కొలవడం ద్వారా ఆరోగ్యంతో పాటు, సంపద, ధనం, శాంతి,కీర్తిని పొందుతారని భావిస్తారు. అమ్మవారిని ఎరుపు రంగు చీరతో, లడ్డు నైవేద్యంతో మంగళహారతుల,పాటలతో, భజనలతో, తన్మయత్వం చెందుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మారుపాక శాంప్రసాద్, దూడల శోభారాణి, లోనె మంజుల,దూడల నిషిత, మాదారపు కల్పన,కొలనుపాక సునీత, మినులాపురం శోభా,వాణి, ఎనగందుల రేణుక, బండోజు సరళ, అఖిల,జ్ఞానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అష్టాదశ శక్తి పీఠాన్ని దర్శించుకున్న కాకతీయ టూర్స్ టీచర్స్ సభ్యులు



హనుమకొండ, సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ , ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాకతీయ టూర్ టీచర్స్ కమిటీ సభ్యులు ఆదివారం కర్నూలు జిల్లా మంత్రాలయంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లోని ఆలయాన్ని సందర్శించి ప్రాతకాల సమయంలోపాద పూజ కనక మహాసేవలు నిర్వహించి రాఘవేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. రాఘవేంద్ర స్వామి ఆలయం రమణీయంగా ఉందని ఆలయం చరిత్ర ఎంతో ప్రాశస్త్యం పొందిందని ఆలయంలో ఉన్న విగ్రహాలు ఆధ్యాత్మికను ఉట్టిపడేలా చేసాయని కాకతీయ టూర్స్ కమిటీ సభ్యులు మారం దేవేందర్ రెడ్డి కుంభం తిరుపతిరెడ్డిలు అన్నారు అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ లోని ఐదవ శక్తిపీఠం అయినా బాల బ్రహ్మేశ్వర స్వామి మరియు మహాశక్తి పీఠాన్ని దర్శించుకున్నారు శక్తిపీఠం చాలా శక్తివంతమైందని అదేవిధంగా ఇదే ఆలయంలోని వివిధ శివలింగాలను దర్శించుకుని తుంగభద్రా నదిలో నీళ్లను నెత్తి మీద చల్లుకున్నారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు నాలుగు రోజులపాటు జరిగిన ఈ కాకతీయ టీచర్ టూర్స్ యాత్ర విజయవంతం అయిందని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాకతీయ టూర్ టీచర్స్ సభ్యులు బండి రాజేంద్రప్రసాద్ ,కామిడి సతీష్ రెడ్డి ,భూక్య బాబురావు ,వల్లాల అశోక్ గౌడ్, లింగంపల్లి నర్సింగరావు ,తంగెళ్ల రాజిరెడ్డి ,రావుల సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సద్దుల బతుకమ్మ నిర్వహణ తేదీ పై గందరగోళం ?

- ప్రభుత్వ,, దేవాదాయ,, సాంస్కృతిక శాఖల తీరే కారణం
- మహబూబాబాద్ మున్సిపాలిటీలో రెండు తేదిలతో రెండు ప్రకటనలు
- అన్ని పండుగల నిర్వహణలపై తగిన విధంగా ప్రభుత్వం స్పందించాలి
- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధిరెడ్డి



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్(సూర్య): సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహణపై ప్రజలందరూ తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఘనంగా పూర్వం నుండి నేటి వరకు వస్తున్న సాంప్రదాయాన్ని గౌరవించుకుంటూ మహిళలు పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్న వేల రాష్ట్ర ప్రభుత్వం 29వ తేదీన పండుగకు మహిళలందరూ సద్దుల పండుగ ఘనంగా నిర్వహించుకోవాలని సిద్ధమవుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం సద్దుల బతుకమ్మ పండుగను 30వ తేదీన నిర్వహించుకోవాలని జీవో పాస్ చేయడం తెలంగాణ మహిళలను అయోమయంలో పడేసిందని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి అన్నారు ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ లో సిపిఐ విలేకరుల సమావేశం నిర్వహించింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వం 30వ తేదీన సద్దుల బతుకమ్మ పండుగ చేసుకోవాలని మరోవైపు మహబూబాబాద్ మున్సిపాలిటీ అధికారులు 29నే చేసుకోవాలని వెంటనే మళ్ళీ 30 తేదీన చేసుకోవాలని రెండు ప్రకటనలు చేయడం వలన పండుగ అయోమయంలో ఉందన్నారు ఒకవైపు ప్రభుత్వం దేవాదాయ సాంస్కృతిక శాఖల తీరే దీనికి కారణమన్నారు తొమ్మిది రోజులు పాటు జరుపుకునే పండుగను ఇప్పుడు పదవరోజు ఎలా జరుపుకుంటారని మహిళలు ఆలోచిస్తున్నారన్నారు పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ సాంస్కృతిక శాఖ రెండు తేదీలు కాకుండా తొమ్మిది రోజులు ఏ విధంగా నాటి నుండి జరుపుకుంటున్నారు అదేవిధంగా జరుపుకునే విధంగా ప్రకటన చేయాలన్నారు ముఖ్యంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ అధికారులు 29 అని ఒక ప్రకటన 3 అని ఒక ప్రకటన చేసి ప్రజలను అయోమయంలో పడేస్తున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంప్రదాయాలను గౌరవిస్తూ తొమ్మిది రోజుల పాటే జరుపుకునేలా బతుకమ్మ పండుగను చూడాలన్నారు ముఖ్యంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ రెండు ప్రకటనలు కాకుండా ఒకే ప్రకటన చేసి సద్దుల బతుకమ్మ తేదీ పై స్పష్టత ఇవ్వాలని బి అజయ్ సారధి రెడ్డి అన్నారు అన్ని పండుగలు నిర్వహణలపై తగిన విధంగా నూతనంగా వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు సంప్రదాయంగా సంతోషంగా పండుగలు జరుపుకునేలా చూడాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వీరా వెల్లి రవి పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి చేయూతనందించిన మాజీ సర్పంచ్



గూడూరు సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య ): గ్రామపంచాయతీ పరిధి లో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన మహమ్మద్ ఖలీల్ కుటుంబాన్ని గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ సునావత్ రమేష్ నాయక్ పరామర్శించి అరక్వింటి బియ్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోర కుమార స్వామి, ఎండి ఖదీర్, మాజీవార్డ సభ్యుడు హెచ్ శివ,గోపగాని యాదగిరి మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, ఎండి రహీం,గొడుగు మునేష్, యుగంధర్, పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఉత్సవాల్లో అన్నప్రసాద వితరణ





లింగాలఘనపురం సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘణపురం మండల కేంద్రంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో విశేష సేవా కార్యక్రమం శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తి, శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ పవిత్ర సందర్భంలో విగ్రహ దాత నీలం మౌనిక ప్రశాంత్ అఖండ భక్తి భావంతో ముందుకొచ్చి, ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.సమాజ సేవకు భక్త జనసేవకు ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచే నీలం మౌనిక ప్రశాంత్ తన సేవా మనసుతో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం విశేషంగా నిలిచింది. భక్తులు ఈ పవిత్ర సేవలో పాల్గొని, దుర్గామాత కటాక్షాన్ని పొందాలని నిర్వాహకులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జుట్టు యాకేష్, బోయిని శివకృష్ణ, బోయిని యాకన్నా, ఎడ్ల సాయి, బోయిని దుర్గ ప్రసాద్, రుద్రబోయిన కళ్యాణ్, బోయిని జంపి, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు..

- ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకోలు







సంగెం,సెప్టెంబర్28 (మేజర్ న్యూస్ సూర్య): గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారు. ఆదివారం రోజున సంగెం మండల పరిధిలోని నర్సనగర్ గ్రామంలోని జాటోత్ తండాకు చెందిన జాటోత్ బూలి భర్త శంకర్ నాయక్ కి చెందిన ఇళ్లు వర్షం ధాటికి కూలిపోయింది. వర్షం కారణంగా ఇల్లు కురవడంతో మరో ఇంట్లో ఆ కుటుంబం తల దాచుకుంటున్నారు.దీంతో ఇల్లు కూలడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా బాధితుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ..నా ఇల్లు పాతది కావడంతో వర్షానికి నీరు ఇంట్లోకి వస్తుంది.అందులో ఉండేందుకు వీలులేక మరో ఇంట్లో తలదాచుకున్నాను.నేడు పడ్డ భారీ వర్షానికి నా ఇల్లు కూలిపోయింది.నా ఆర్థిక పరిస్థితి బాగోలేదు,నాకు ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహాయం అందించాలి అని కోరారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు జరిపిన 'ఆ నలుగురు'

- "సేవ్ పాలకుర్తి ఫోరం" ఆధ్వర్యంలో కార్యక్రమం
- మానవత్వం చాటుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటచారి



పాలకుర్తి సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి పట్టణ కేంద్రంలో గుడివాడ అంగడి బజార్లో ఉంటున్న లక్ష్మీ (50) మృతి చెందింది. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అనాథ అయిన లక్ష్మీ కి సేవ్ పాలకుర్తి ఫోరం ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. చాలాకాలంగా అంగడి బజార్లో ఆశ్రయం పొందుతూ జీవిస్తున్న లక్ష్మీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. ఈ విషయాన్ని పాలకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటాచారికి తెలియ చేయగా స్పందించి కార్యదర్శి, మామిండ్ల లచ్చమ్మ సహకారంతో "సేవ్ పాలకుర్తి ఫోరం" ప్రతినిధులు బండిపెల్లి మధు, ప్రధాన కార్యదర్శి దుంపల సంపత్,ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు దేవసాని సురేష్‌లు లక్ష్మీ అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పరంజ్యోతి, పాల్గొన్నారు.

## కీర్తి రత్న పురస్కారం అందుకున్న పంచాయతీ కార్యదర్శి పరమేష్



పెద్దవంగర సెప్టెంబర్28 (సూర్య న్యూస్): మండలంలోని వడ్డెకొతపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పరమేష్ కి హైదరాబాద్ లోని రవీంద్ర భారతి నందు "భవాని సాహిత్య వేదిక కరీంనగర్ వారు ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం సాహిత్యానికి చేస్తున్న కృషినీ ప్రశంసిస్తూ వారి సేవలకి గుర్తుగా " కీర్తి రత్న "పురస్కారం ప్రధానం చేయటం జరిగింది. ఈ పురస్కారం రావడం గ్రామ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# గ్రూప్ 1 లో మెరిసిన ఆణిముత్యం

- దైనంపల్లి ప్రవీణ్ ను సన్మానించిన ప్రజలు
- మానసపల్లి దళిత బహుజన బిడ్డ ప్రవీణ్ మల్టీ జోన్ 01 డీఎస్పీ ఎంపిక
- గ్రామీణ ప్రాంతాల్లో యువత ప్రవీణ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



ఏటూర్ నాగారం సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో ములుగు జిల్లా ఏటూరునాగారం, మండలం ఆకులవారి గణపురం 12వార్డు మానస పల్లి గ్రామానికి చెందిన యువకుడు దళిత బహుజన బిడ్డ దైనంపల్లి ప్రవీణ్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 105వ ర్యాంక్ సాధించారు. ఆయనకు మల్టిజోన్-1లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పదవి కేటాయించబడింది. హైదరాబాద్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డీఎస్పీ గా నియామక పత్రం తీసుకొని నేరుగా తన స్వగ్రామం ఏటూర్ నాగారం రావడం తో ఆదివారం గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ప్రజా సంఘాల నాయకులు ఆయా రాజకీయ పార్టీల నాయకులు ప్రవీణ్ కు ఘనంగా స్వాగతం పలికారు. ముందు గా గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహం కు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఊరేగింపుగా బయలుదేరి గ్రామ దేవత బొడ్రాయి వద్ద పూజాలు చేశారు. అనంతరం గాంధీ విగ్రహం కి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఊరేగింపు గా బి ఆర్ పంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించి ఆయన ఎంతో కష్ట పడి చదువు కోవడం తో మంచి స్థాయి లో ఉద్యోగం వచ్చింది అన్ని ఆయన పడిన కష్టం ను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం యూపీఎస్సీ మెయిన్స్ రాసిన ప్రవీణ్ , ఆ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రెండింటిలోనూ సత్తా చాటుతున్న ఆయన విజయంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, జిల్లా ప్రజలు గర్వపడుతున్నారు. ప్రవీణ్ దైనంపల్లి యొక్క విజయానికి పెద్దఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సమాజానికి సేవ చేయాలన్న తపనతో ఆయన ఇంకా ఉన్నతస్థాయిలో ఎదగాలని ములుగు జిల్లా ప్రజలు స్థానిక ఏటూరు నాగారం ప్రజానీకం అందరూ ఆకాంక్షిస్తున్నారు. చిన్న వయసులో తండ్రి మరణించడం తో తల్లి గ్రామపంచాయతీ ఏటూరు నాగారం లో పారిశుద్ధ కార్మికురాలుగా పనిచేస్తూ ప్రవీణ్ ఐదవ తరగతి వరకు మానసపల్లి ప్రాథమిక పాఠశాలలో .పదోతరగతి వరకు ఏటూరు నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో తల్లి ప్రోద్బలంతో విద్యను అభ్యసించాడు. ఉన్నత చదువులు చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని తరచూ చదువు కోవడం తో మంచి స్థాయి ఉద్యోగాలు. సమాజంలో ఉన్నత స్థాయిలో మంచి గౌరవం లభిస్తాయని ప్రవీణ్ తల్లి తరచూ చెబుతూ ఉండేదని. తల్లి అనారోగ్యం తో మరణించడంతో ఏటూరు నాగారం లో నాయనమ్మ ల వద్ద ఉంటూ విద్యను అభ్యసించాడు. తల్లి కోరిక మేరకు తల్లి.తండ్రి నీ కోల్పోయిన ప్రవీణ్ నాయనమ్మ లు గ్రామపంచాయతీ. ఆర్టీసీ బస్టాండ్లో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తూ ఉండేవారు .వచ్చిన కొద్దిపాటి జీతంతో ప్రవీణ్ ఉన్నత చదువులకు తమ వంతు సహాయ సహకారాలు అందించేవారు. ప్రవీణ్ కు తమ్ముడు చెల్లి ఉన్నారు. తమ్ముడు దైనంపల్లి ప్రకాష్. అన్న ప్రవీణ్ సహకారం తో నిజామాబాద్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి. ప్రవీణ్ సూచనల మేరకు హైదరాబాద్ ప్రత్యేక కోచింగ్ తీసుకొని 3 ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం గ్రూప్ 4 లో జూనియర్ అస్టెంట్ గా ఏటూర్ నాగారం జిసిసి లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇంటర్ ములుగు జిల్లా జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యను అభ్యసించా డు. ఇంటర్ తర్వాత హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ. పి.జీ.విద్యా అభ్యసిస్తూ ఎస్సీ స్టడీ సర్కిల్ హైదరాబాదులో సివిల్ సర్వీసెస్ కోచింగ్ తీసుకుంటూ. రెండుసార్లు ఇంటర్వ్యూ వరకు వెళ్లడం జరిగింది. అయినా కూడా పట్టు విడవని విక్రమార్కుడు వలె. సివిల్ సర్వీసెస్ పై ప్రత్యేక దృష్టి సారించి .ప్రిపరేషన్ కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం సివిల్ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నాడు. సివిల్స్ సాధించడమే తన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. ఈ క్రమంలో గ్రూప్ వన్ నోటిఫికేషన్ వెలువడటంతో గ్రూప్ వన్ దరఖాస్తు చేసి పరీక్షల్లో ప్రిలిమ్స్ మెయిన్స్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 105 వ ర్యాంకు సాధించి విజేతగా నిలిచాడు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం. ప్రకటించిన ఫలితాలలో జోనల్ వన్ కి డీఎస్పీగా కేటాయించడం జరిగింది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నుండి దళిత బహుజన బిడ్డ ప్రవీణ్ డీఎస్పీ గా ఎంపి కావడంతో ములుగు జిల్లా ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రవీణ్ కు అభినందనలు తెలుపుతున్నారు. గ్రామీణ ప్రాంత యువత ప్రవీణ్ ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యపై దృష్టి సారించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిటమాట రఘు. గంపల శివకుమార్. వావిలాల ఎల్లయ్య. నరసింగరావు. గోపాల్. హనుమంత్. ముతేషు. సాంబశివరావు. నరేష్. ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.



## జయ మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి ప్రతాపరెడ్డి



జనగామ టౌన్ సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా కేంద్రంలో జనగామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లా కురుమ సంఘం జయ మల్లేష్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను డీసీసీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు వారి నాయకులతో కలిసి వచ్చి పరమార్శించినారు వారి వెంట జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జనగామ మాజీ కౌన్సిలర్లు బోట్ల శ్రీనివాస్,వంగల మల్లారెడ్డి కళ్యాణి,జనగామ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు శివరాత్రి కుమార్,జనార్ధన్ రెడ్డి,వివిధ వార్డుల కాంగ్రెస్ అధ్యక్షులు బుష పర్వతాలు, కడారు ప్రవీణ్, మచ్చ ప్రవీణ్,రాజు,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కుడా చైర్మన్ ఇనగాల





దామెర, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య, దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆదివారం దామెర మండలం ల్యాదేళ్ల గ్రామంలోని దుర్గా అమ్మవారిని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



పెద్దవంగర సెప్టెంబర్ 28 (సూర్య న్యూస్) మండలంలో ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ దుర్సోజు రాజశేఖర్ తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనపురం లక్ష్మీనారాయణ మరణించగా వారి చిత్రపటాని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుదీర్, సోమ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలపై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

**- విప్లవ ఉద్యమాలకు దిక్సూచి భగత్ సింగ్**
**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు**
**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 118వ జయంతి**



హనుమకొండ , సెప్టెంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య, విద్యార్థులు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ పాలకలను గడగడలాడించి భారత యువతకు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం హన్మకొండ బాలసముద్రం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల పెల్లి శ్రీనివాస రావు హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమ తరంగం గా ఆంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. పన్నెండేళ్ళకే భారత జాతి విముక్తి కోసం ఉద్యమం ప్రయాణాన్ని అవపోసన పట్టి 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామం లోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాడును ముద్దాడిన వేగుచుక్క అని అన్నారు. ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని ఆయన పేర్కొన్నారు. జలియన్ వాలాబాగ్ దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడని, సహాయక నిరాకరణ ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువత ను ప్రోత్సహించాడని, హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడని అన్నారు.నేటి విద్యార్థులు యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఆనాటి వారి త్యాగాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించుతున్నదని, విద్యను సైతం కాషాయీకరణ చేస్తూ అమరుల త్యాగాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. మత చాందస వాద విధానాలు సామ్రాజ్య వాద దోపిడి పాలసీపై తిరుగుబాటు చేసేందుకు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత విద్యార్థులు అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజ మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, బికేయం యు గౌరవ అధ్యక్షులు ఏదునూరి వెంకటరాజం, హరసం రాష్ట్ర కార్యదర్శి పల్లేరు వీరస్వామి, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టెపాక రవి, డిహెచ్ పిహెచ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మధ్యల ఎల్లేష్, బికేయంయు బాధ్యులు మునిగాల బిక్షపతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బుజ్జి జ్యోతి, ప్రజా సంఘాల నాయకులు పసునూరి సునీల్, అల్వాల రాజు, హుస్సేన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సిల్వర్‌జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం

**- 25 వసంతాల తర్వాత ఏకధాటిగా ఒకే వేదికపై అపూర్వమైన కలయిక**



పాలకుర్తి సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్లో ఆదివారం జరిగిన 25 వసంతాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం పాత జ్ఞాపకాలను కలిపింది.25 వసంతాలను పూర్తి చేసుకున్న తమ సుదీర్ఘ ఎడబాటును ఒకే వేధికపై కలుసుకోవడంతో ఆనందం అవధులు దాటింది.గురువులకు పాదాభివందనం, స్నేహితులతో ఆత్మీయ ఆలింగనం ఘనంగా జరిగింది.బాల్యం లో చేసిన మధుర స్మృతులను గుండెనిండా గుర్తు చేసుకున్నారు. స్థానిక జెడ్పిఎస్ఎస్ స్కూల్లో 1999%-% 2000 బ్యాచ్లో టెన్త్ క్లాస్ వరకూ చదువుకున్న వివిధ గ్రామాలకు చెందిన ఓల్డ్ స్టూడెంట్లు గెట్టూ గెదర్ పార్టీని ఘణంగా ఏర్పాటు చేసుకున్నారు.వారిలో కొంత మంది ఉన్నత ఉద్యోగాలు చేస్తుండగా, మరికొంత మంది వివిధ ఉపాధిలో స్థిరపడ్డారు. 25 ఏండ్ల తర్వాత మళ్లీ కలుసుకోవడంతో ఘణంగా సిల్వర్ జూబ్లీ వేడుకులు సెలబ్రేట్ చేసుకున్నారు.తాము చదివిన్నప్పుడు ఫ్యామిలీ ఇళ్ళులా ఉండే క్లాసు రూంలు ఇప్పుడు భవంతులలో నిర్వహిస్తుండడంపై సంతోషం వ్యక్తంచేశారు.విడిపోయిన కాలం నుంచి తొలిసారిగా కలుసుకున్న జ్ఞాపకాల కోసం ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు.ఈ సందర్భంగా జ్ఞానం నేర్పిన గురువులు ఎం. సోమయ్య, సోమేశ్వర్ రావు, మహెందర్ రెడ్డి, యాదగిరి, డి. సోమయ్య, సత్య నారాయణ, ఆంజనేయులు,పూర్వ విద్యార్థులు చిలుకమారి నాగేశ్వర్, మామిండ్ల రమేష్ రాజా, జిలుకర తిరుమల్, చారగొండ్ల శివ,గుండెవేని కుమారస్వామి, ఆరూరి మహెందర్, జంపాల రాజు, దిలీప్, ప్రవీణ్, గాదెపాక శ్రీను, భాస్కర్, ఎడవెల్లి కృష్ణ, రేపాల అశోక్, సుమలత, రజిత, గుణవతి, సునీత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమాత దుర్గాభవాని తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వాంకుడోత్ కొమ్మాలు నాయక్





గూడూరు సెప్టెంబర్ 28 మేజర్ న్యూస్ 28 మేజర్ న్యూస్ సూర్య(సూర్య): మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీమాతా దుర్గా భవాని తల్లిని ఆదివారం రోజున మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మహన్నదానాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలోగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య,జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్, హిందువు ఉత్సవ సమితి అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్,దుర్గామాత కమిటీ సభ్యులు.మండల నాయకులు మండల శ్రీను,మండల ఉపేందర్, మటన్ కుమార్,తంగళ్ళపల్లి సునీల్,చాంద్ పాషా,గ్రామ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లేపు నాగరాజు, యూత్ నాయకులు షాజహాన్, మండల నాయకులు నాగేల్లి వీరస్వామి,హెచ్ మనోజ్, బెజ్జం మధుకర్, కురిందా కళ్యాణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత సన్నిధిలో వైభవంగా "చండీహెూమం"





పాలకుర్తి సెప్టెంబర్ 28మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రంలోని శాంతినగర్ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు శ్రీ చండీ మాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారికి అతిప్రీతికరమైనటువంటి అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో 'మహాచండీ హెూమం' ను వేద మంత్రోచ్ఛరణలకి మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ చండీ హెూమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, నైవేద్యాలు సమర్పించి. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్రాంతి యూత్ అధ్యక్షుడు బొద్దున సందీప్,ప్రధాన కార్యదర్శి గజ్జి సంతోష్ కుమార్, సభ్యులు బండి యాకన్న, బండి కిరణ్,బండి మధు, కమ్మగాని సుధాకర్, పెనుగొండ సోమేశ్వర్, పెండ్లి శోభన్ బాబు,బెల్లి దిలీప్, కమ్మగాని భాను,అక్కినపల్లి ప్రవీణ్, రాపోలు వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి

**- నర్సింహులపేట గ్రామ సర్పంచ్ ఆశావాహులు యువ నాయకులు చెలిమెల గణేష్**



నర్సింహులపేట సెప్టెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్.యువత రాజకీయాల్లోకి వచ్చి, నిజాయితీ కలిగిన నేతలుగా ఎదిగే అవకాశం స్థానిక ఎన్నికలో కలిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం స్థానిక సర్పంచ్ ఎస్సీ జనరల్ రావడం జరిగింది .నర్సింహుల పేట మండలంలో అందరి కీ సుపరిచితులు యువ నాయకులు చెలిమెల గణేష్ స్థానిక సర్పంచ్ పోటీలో నిలబడడానికి ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారు.కిసాన్ పరివార్ స్వచ్ఛంద సేవలో పని చేసుకుంటూనే గ్రామ అభివృద్ధి కోసం బతుకమ్మ విగ్రహాన్ని నెలకొల్పారు.తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు.కావున బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో మహిళలు ఎంతో సంతోషించారు.ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులకు ఆర్గానిక్ పంటలు,సేంద్రీయ ఎరువులపై ఊరు ఊరు తిరుగుతూ తన వంతుగా అవగాహన కల్పిస్తున్నారు. బతుకమ్మ పండగ సందర్భంగా మహిళలకు ఆట పోటీలు నిర్వహించి పట్టు చీరలను బహుమతిగా అందజేసినారు. పదవ తరగతి విద్యార్థులకు పెన్ ప్యాడ్‌లు అందజేసి,క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఏట నిర్వహించి గ్రామంలో ఉన్న అందరి ఆశీస్సులు పొందారు.నేటి యువత రాజకీయాల్లో ఆసక్తి కనబరుస్తున్న యువతకు అండగా నిలబడి గెలుపు దిశగా అడుగులు వేసే విధంగా సహాయ శక్తుల పనిచేయాలని యువ నాయకులు చెలిమెల గణేష్ కోరారు. చదువుతోపాటు సమాజంలో మంచి చెడులు రాజకీయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఒక్క యువతకు మాత్రమే ఉందన్నారు. నర్సింహులపేట గ్రామం పై పూర్తి అవగాహన ఉందని,గ్రామానికి కావాల్సిన అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని,గ్రామ ప్రజలు,యువత అండగా నిలవాలని కోరారు.

# అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నాం

- ప్రతి కాలనీ, బస్తీల అభివృద్ధే మా ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయం
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్పర్తి, సెప్టెంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55, 56వ డివిజన్ పరిధిలోని భీమారం, గోపాల్పూర్ లోని పలు కాలనీలలో ఆదివారం అంతర్గత రోడ్ల, కాలువల నిర్మాణం కోసం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సుమారు 3.70 లక్షల కోట్ల రూపాయల నిధులతో కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపనలు చేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుని యూత్ కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి బైక్ ర్యాలీగా ప్రతి కాలనీ,బస్తీ కి తిరగడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..ప్రతి కాలనీ అభివృద్ధే మా ధ్యేయం. ప్రజలకు మౌలిక సదుపాయాలు, శుభ్రత, మంచినీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు వంటి అంశాల్లో ఎటువంటి లోటుపాటులుండకుండా చర్యలు తీసుకుం టున్నాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని డివిజన్లలో అభివృద్ధి పూర్తయ్యేలా కార్యచరణ రూపొందించాం అని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. గడిచిన కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో అత్యవసర ప్రాంతాలకు గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు,నివారణ చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.



ఏ,సి,బి లుగా పనులను గుర్తించి ఒక్కటిగా చేస్తున్నామని తెలిపారు. వర్షాలలో సైతం నగరంలో ఒకటి, రెండు ప్రాంతాలలో తప్ప ఎటువంటి ఇబ్బందులు లేవని ప్రతి కార్యక్రమంలో ప్రజల సహకారం వలనే సాధ్యమైందని అన్నారు. నాడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ.. పనులను పూర్తి చేశామని తెలిపారు. శంకుస్థాపన చేసిన అనతికాలంలో పనులు పూర్తి అయ్యేలా చేస్తున్నామని అన్నారు. గతంలో వర్షాకాలం వస్తే వరదలో హన్మకొండ అనే శీర్షికలు ఉండేవి అని.. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒకటి, రెండు మినహా వరద ప్రభావిత ప్రాంతాలు లేకుండా చేసుకున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో వర్ధన్నపేట నియోజకవర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శవంతంగా ఉండేలా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని, ప్రజల సహకారం ఉండాలని వెల్లడించారు. విలీన గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రతి డివిజన్ లో అభివృద్ధి పనులుకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. మీ సమస్యలు విని పరిష్కరించడమే నా బాధ్యత అన్నారు. మీ అందరి ఆశీర్వాదాలతో మరింత అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తానన్నారు. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని,పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్, జక్కుల రజిత – వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్, డివిజన్ల నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి
- విద్య, ఉపాధి, ఉద్యోగాల కోసం యువత పోరాటాలు చేయాలి




హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ యువత రాజకీయాల్లోకి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం హనుమకొండ జిల్లా కార్యాలయం రామ్ నగర్ లో భగత్ సింగ్ 118వ జయంతి సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో కులమత ప్రాంత రాజకీయాలు పెరిగిపోయాయని, ఈ రాజకీయాల వల్ల యువత పెడదారి పడుతున్నారని అందుకే స్వచ్ఛమైన రాజకీయాల కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల కోసం కొట్లాడేందుకు యువత పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. విద్య ఉపాధి ఉద్యోగాల కోసం యువత పోరాటాలకు రావాలని, యువతను పెడదారి పట్టించేందుకు సినిమాలు, సీరియల్స్, బెట్టింగ్ యాప్లు, సోషల్ మీడియా లాంటివి, వీటితో పాటుగా మద్యం, మాదక ద్రవ్యాలు, గుట్కా లాంటివి జీవితం చెడగొడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాటాల్లో కొచ్చి విద్యా ఉపాధి ఉద్యోగుల కోసం పోరాడాలని వాళ్ళు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, బొట్ల చక్రపాణి,తిరుపతి, కాడబోయిన లింగయ్య, మంద సంపత్, నాయకులు మంద మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ రేబిస్ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కమిషనర్, ఎమ్మెల్యే నాయిని







హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య,హనుమకొండ జిల్లా పశువైద్య , పశు సంవర్ధక శాఖ పర్యవేక్షణలో బాలసముద్రంలోని పెట్ పార్క్ లో డాగ్స్ బ్రీడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ రేబిస్ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు పాల్గొన్నారు. రేబిస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజలలో పశుప్రేమ, పశు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. రేబిస్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడం ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీనాయకులు,అధికారులు,అసోసియేషన్సభ్యులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో గండ్ర గౌతం రెడ్డి



కొత్తపల్లిగోరి(రేగొండ), సెప్టెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని నవదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు గండ్ర గౌతం రెడ్డి ఆలయానికి విచ్చేసి శ్రీ చండేశ్వరి దేవిగా ప్రతిష్టితమై ఉన్న నవదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు శాలువా కప్పి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో విరాజిల్లాలని గౌతం రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త కమిటీ గౌరవ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, అధ్యక్షుడు కరట్లపల్లి రాజేందర్, భట్టు శ్రీనివాస్, నిమ్మల రాజు, కట్ల ప్రకాష్, గోనె రామ్ రెడ్డి, సుకిన సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.